# నాకూ విశ్రాంతి కావాలి!

## వి. రామలక్ష్మి కథలు



# నాకూ విశ్రాంతి కావాలి!

## వి. రామలక్ష్మి కథలు

వాహిని బుక్ ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

**NAAKOO VISHRANTHI KAAVAALI!** *(An Anthology of Short Stories)*
*by* ***V. Ramalakshmi***

First Edition :May, 2007

Publication No. 77

© Author

*Cover Disign :*
**BALI**

*Produced & Published by :*
**Vahini Book Trust (V.B.T.)**
1-9-286/3, Vidyanagar
Hyderabad - 500 044.

A
Service Oriented
Institution
Administrated
by
Y.V.S.R.S. SAI

*For Copies :*
Vahini Book Trust, 1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044.
Visalandhra Book House, Bank Street, Hyderabad & Other Branches
Navodaya Book House, Opp: Aryasamaj Mandir, Badi Chowdi, Hyderabad
Navayuga Book House, Sultan Bazar, Hyderabad.
Navodaya Publishers, Governorpet, Vijayawada.

*Typesetting :*
**Rachana Entinti Patrika,** Hyderabad - 500 044

*Printed at :*
**Charita Impressions,** 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020

No of Pages : 193

ISBN 81-88512-76-1

Price : Rs. 100 /- US $ :10

# రచయిత్రి పరిచయం

**1952**లోకాకినాడలో విజయలక్ష్మి, యర్రంరాజుగార్లకి పుట్టిన రామలక్ష్మి తండ్రి ఉద్యోగపు ఊరు అనపర్తిలో పెరిగి చదువు సంధ్యలు నేర్చారు. యస్సెస్సెల్సీలో స్కూలుకి రెండవ మార్కు సాధించారు. అయినా ఆనాటి బ్రాహ్మణ మధ్య తరగతి ఆదాయపు కుటుంబాలలోని మగవారి భయసందేహాలకు ఆమెకాలేజీ చదువులో చేరలేకపోయారు. ఆ దుఃఖంతో ఆమె రాసిన కథ 'సుజాత చదువు' వేరే పేరుతో ఒకకాలేజి మేగజైన్‌లో వచ్చింది. తల్లిగారి అభ్యుదయ భావాల వల్ల ఆమె హిందీలో విద్వాన్ వరకూ చదివి, పండిట్ ట్రైనింగ్ అయారు.కొంత కాలం స్కూల్లో పనిచేశారు. ఆ రోజుల్లోనే 69, 70లలో ఆమె వ్రాసిన హిందీ పత్రికలలో వచ్చాయి. 72లో వివాహం, ముగ్గురు ఆడబిడ్డల ఆలన పాలనలూ చదువులూ, భర్త ఉద్యోగరీత్యా బెంగుళూరు కాపురం – ఇలా సాగిపోతున్న రామలక్ష్మిజీవితంలో 92లో రావిశాస్త్రిగారి ఉపనా&యసం వినటం తటస్థించింది. అది ఆమెలోని రచయితను మేల్కొలిపింది. ఆంధ్రజ్యోతి వారపత్రికలో 'వీరబాహుడు' కథతో పునరారంభమైన రచనా వ్యాసంగంతో ముప్ఫై కథలు వివిధ పత్రికలలో ప్రచురితమయాయి. ఈ దశలోనే వల్లంపాటి వెంకటసుబ్బయ్యగారి సహాయ సహకారాలతో బి.ఎ. (తెలుగు) చదివి ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయారు.

తన తెలిసిన జీవితాన్ని తన కథలతో పరిశీలించే రామలక్ష్మిగారు తన సృజనాత్మకతను, కళానైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ రచనా వ్యాసంగాన్ని సాగిస్తున్నారు. కాళ్ళకూ చేతులకూ ఎన్ని కట్టడులున్నా స్త్రీలు తమ ఆత్మసంతృప్తి కోసం తమకు తాముకొంతయినా సమయాన్ని కేటాయించుకోవాలని వాంఛించే రామలక్ష్మి ఆధునిక స్త్రీ అభిప్రాయ ప్రకటనలో తనదైన గొంతును వినిపిఇంచే ఈ కథలు ఆదరణీయాలు. ఆలోచనీయాలు.

- ప్రకాశకులు

# కృతజ్ఞతలు

ఈ పుస్తకం తెస్తున్న 'రచన' శాయిగారికీ,

నా కథలిలా పుస్తకం రాటానికి అండగా నిలబడ్డ నా పిల్లలు కవిత, పద్మలత, రంజితలకూ, పిల్లల వంటి అల్లుళ్ళు శ్రీనాధ్, ఆనంద్, శ్రీకాంత్‌లకూ, నా భర్త మూర్తికీ,

అన్నమాట అన్న అన్న కవనశర్మగారికీ,

ముఖచిత్రం వేసిన బాలిగారికీ,

ముద్రించిన చరిత గ్రాఫిక్స్‌కీ,

తమ పత్రికలలో ప్రచురించిన వివిధ పత్రికా సంపాదకులకూ

నా కృతజ్ఞతలు.

\- రామలక్ష్మి

# అంకితం



నాకు ఎంతో పెద్ద స్వప్నం చదువు.

దానిని ఇరవై అయిదు సంవత్సరాల తరువాత తిరిగి ఆరంభింపజేసి తన యింట్లో ఆశ్రయమిచ్చిన పూజ్యులూ కీర్తిశేషులూ వల్లంపాటి వెంకటసుబ్బయ్యగారికీ -

తన యింట్లో అన్నం పెట్టి నాకు అన్ని సౌకర్యాలూ సమకూర్చి నేడు జంటబాసిన బంగారుతల్లి వారి సతీమణి పద్మగారికీ -

కన్నీళ్ళతో.....

- రామలక్ష్మి

# అన్నమాట

**క**థల్లో ఉన్నమాటే ఇక్కడ అన్నమాట. రచయిత్రి బహుగడుసుది. చమత్కారి. వ్యంగ్యాన్ని శరములవలెగురిచేసి వదిలే నైజము కలది. నమ్మరా? 'షడయంత్రాలు' చదండి. 'ఆమెకి ఇల్లు లేదంటారేం – వంటిల్లు చక్కగా ఉండగా' అన్న పెంకెతనం చూడండి.

ఆవిడ స్త్రీ పురుషుల సమానత్వం ఎంతగాఢంగా వాంఛిస్తుందోతెలియాలంటే 'ఆకాశంలో చెరిసగం' అన్న కథ పేరు చూస్తే చాలు. ఆవిడకి 'ఆడ మళయాళం – జంబలకిడిపంబ' నచ్చవు. స్త్రీ ఆధిక&యతని నిర్ద్వందంగా నిరాకరిస్తుంది. ఆవిడకి, పురుషులతో పాటు స్త్రీలకి సమాన అవకాశం, అన్నలతో పాటు చెల్లెళ్ళకి తలిదండ్రుల నించి సమాన అనురాగం, తల్లికి తండ్రితోపాటు సమాన గౌరవం కావాలి. వీటిని చాలా సూటిగా 'సూక్తులు మారాలి', 'నీకేం తెలుసు' కథల్లో చెప్తారు.

జీవితం అంతా కొన్ని విశ్వాసాలతో బతికి కూతురు పెళ్లి కోసం (కన్యాధారతో పాటు) వాటిని ధారపోయాల్సి రావటం 'గాన్ విత్ దవిండ్' కాక మరేమిటి! ఒకోసారి 'నవత'లు ధైర్యంగా నిలబడి తల్లికి బాధనించి విముక్తి కలిగిస్తారన్న ఆశాభావం వ్యక్తపరుస్తుంది రచయిత్రి.

కూతుళ్లు ఉద్యోగస్థులవటం, అమెరికాలు వెళ్లటం సామాన్యం అవటంతో అమ్మమ్మలకి గిరాకి పెరిగింది. ఒకానొకప్పుడు కూతురే తల్లి మనస్సు నొప్పించగలదని చెప్పే కథ "అమ్మ'లు'. అయితే అమ్మలు పిల్లల మనస్సు మాత్రం నొప్పించరని చెప్పే కథలు 'తల్లీ నీవుదలంచు', 'యశోధ', 'నీకేంతెలుసు'లు. పనిమనుషులకి 'ఆదివారాలు' ఉంటాయి

అని కా.రా. అంటే వాళ్లు కూడా అమ్మలే 'నేను సైతం' అని వి.రా. అంటారు.

ఆడినమాట తప్పినవాడిని 'గాడిదకొడకా' అంటే గాడిద బాధపడ్తుంది. పరాయి వాళ్లబాధ పట్టించుకోని మనుష్యులు 'కాకిగోల' అన్న మాట వాడితే కాకులు బాధపడ్తాయి. రాజకీయ నాయకులతో పోలిస్తే జంతువులు బాధపడ్తాయి అంటారీవిడ.

జీవితానికి 'బేలన్స్' ఉండాలని, అసమర్థులనిపించుకునే వారి వల్ల కూడా ధైర్యం చెప్పే వారి వల్ల కూడా 'ధైర్యం' పొందేవారుంటారని సున్నితంగా చెప్పినకథ 'బేలన్స్'.

కరాటే నేర్చుకున్నా గుండె ధైర్యం లేకపోతే కర్ణుడి అస్త్రాల వంటిదే అవుతున్నదనే కథ 'లోవెలుగు'.

"దేనికైనా గాని మనకింద వాళ్ళనే ఎందుకఉ అనుమానిస్తాం?"

"పోలీసులు మనం సుఖంగా ఉండడానికే అయితే నాకింత బాధ ఎందుకు కలిగింది?"

అన్న ప్రశ్నలు వేస్తారీవిడ. మొదటి ప్రశ్నకి సులభంగా జవాబు తడ్తుంది మనకి. రెండోదాని గురించి రచయిత్రి ఆలోచించి ఇంతకంటే మంచికథ వ్రాయాలి.

ఈ కథలన్నింటినీ కట్టిపడేసే దారం – రామలక్ష్మి ఆలోచనా విధానం. ఈ కథా సుమమాలలో మాటకి మాట, వాక్యానికి వాక్యం ముడిపడకుండా ఒకదాని పక్కన ఒకటి చక్కగా అమరిన సూటిదనం ముచ్చట గొలుపుతుంది. ఆ మాల విరజిమ్మే పరిమళం – తుమ్ములు తెప్పించే గాఢ పరిమళం కాకుండా – చల్లని పిల్లగాలి తెమ్మెరలో తేలివచ్చే మొల్లల పరిమళం. అది ఆమె వ్యక్తిత్వానిది. అది వ్యక్తమైన విధానానిది. ఆ పరిమళం మన ఆలోచనలని మెత్తగా తట్టి లేపుతుంది. స్త్రీ పురుషులు చదివి సమానంగా నచ్చుకోగల, మెచ్చుకోగల పుస్తకం ఇది.

- కవనశర్మ

## ఇందులో....


- వీరబాహుడు .................... 9
- తల్లీ! నీవు దలంచు .................... 17
- లోవెలుగు .................... 24
- వారసత్వం .................... 28
- సూక్తులు మారాలి .................... 32
- పెద్దింటాళ్లు .................... 41
- నవత .................... 48
- వలస .................... 53
- ఆమెకి ఇల్లు లేదంటారేం .................... 62
- అన్యాయం .................... 65
- కొండంత భూతం .................... 72
- వెలి .................... 76
- చాపకిందనీరు .................... 83
- ప్రతిబింబాలు .................... 88
- ఎంపిక .................... 92
- కాకిగోల .................... 98
- యశోద .................... 104
- బేలన్స్ .................... 108
- జంతున్యాయం .................... 115
- ముక్తి .................... 124
- ఆకాశంలో సగం .................... 133
- అమ్మలు .................... 140
- మిస్ యూనివర్స్ .................... 143
- నేను సైతం .................... 150
- షడయంత్రాలు .................... 155
- నాకూ విశ్రాంతి కావాలి! .................... 164
- గాన్ విత్ ద విండ్ .................... 170
- ధార .................... 177
- నీకేంతెలుసు .................... 181
- తీరని కోరిక .................... 187


❖ ❖ ❖

*ఆంధ్రజ్యోతి వారపత్రిక - 31.07.92*

# వీరబాహుడు

అలారం మోగుతోంది. రమణమ్మకి మెలుకువ వచ్చింది. లేచి అలారం ఆపుచేసింది. వచ్చి మళ్ళీ మంచం మీద పడుకుంది. అలికిడికి కొంచెం కదిలాడు వెంకటేశ్వర్రావు. భర్తకి దగ్గరగా జరిగింది రమణమ్మ. దుప్పట్లోకి ఆమెనులాక్కున్నాడు అతను. పది నిముషాలు గడిచాయి. రమణమ్మ లేవబోయింది.

"పడుకో రవణా! లేవచ్చులే!" నిద్రమత్తులోనే అన్నాడు వెంకటేశ్వర్రావు.

"టైమయి పోతుందండీ! ఇవాళ పెందరాళే తెమలాలి." అంటునే మంచందిగి బట్టలు సవరించుకుని గది తలుపు తీసి వంటింట్లోకి వచ్చింది.

నవంబరు నెల చలి, ఐదింటికి అలారం పెట్టుకుని బద్ధకించి ఐదున్నరకి లేచింది. పరుగులు పెడితేగాని పని తెమలదు. రమణమ్మ హడావిడిగా పనిలో జొరబడింది.

"అమ్మా! ఇవాళ ఏంటి స్పెషల్ మీ పెళ్ళిరోజుకి?" బాక్సు బేగ్‌లో వేసుకుంటూ అన్నాడు అరుణ్.

"ఇవాళ స్పెషల్ నేనూ, అమ్మా బయటికి వెళ్ళినప్పుడు తెస్తాంరా! ఇంట్లో ఏం చేయదు అమ్మ!" గదిలోంచి బయటికి వస్తూ అన్నాడు వెంకటేశ్వర్రావు. "విష్ యు హేపీ మారేజ్‌డ్ డే డాడీ!" జడ అల్లుకుంటూ వచ్చింది రమ. "థేంక్‌యూ! బేబీ! మీ ఇద్దరూ స్కూలుకు వెళ్ళండి, మీరెళ్ళాకా నేనూ, అమ్మా బయటకు వెళతాం. తిరిగి మీరు స్కూలు నుంచి వచ్చేటైముకి వచ్చేస్తాం!" ఆవులిస్తూ అన్నాడు వెంకటేశ్వర్రావు.

"ఈ సంవత్సరం కొత్తగా గడుపుతారా డాడీ! ఐలైక్‌యు డాడీ! ఛేంజ్ ఉండాలి లైఫ్‌లో! బై డాడీ! మమ్మీ! వెళ్ళొస్తాను".

ఇద్దరికీ బై చెబుతూ స్కూలు బేగ్‌తో బయటపడింది రమ. అక్కని అనుసరించాడు అరుణ్.

"టెన్త్ చదువుతోందో లేదో దీని మాటలు చూడండి పెద్దాళ్ళలా!" ఫిర్యాదీ ధోరణిలో అంది రమణమ్మ.

"దాన్నంటున్నావ్వు నువ్వు! వేలెడులేదు, అరుణ్‌గాడు చూడు. ఇంతోటి వాడి ఎయిత్ క్లాసు చదువుకీ తనకేదో అన్నీ తెలుసునన్నట్లు మాట్లాడతాడు!"

వరండాలోంచి లోపలి కొచ్చాడు ఇద్దరూ. తలుపు మూయగానే రమణమ్మని కౌగిలిలోకి తీసుకున్నాడు వెంకటేశ్వర్రావు.

"ఏంటండీ! ఇది! పెళ్ళయి పదహారేళ్ళయినా ఇంకా చిన్నపిల్లల్లా!" సిగ్గుపడుతూ విడిపించుకోబోయింది.

"రవణా! నువ్వు నాసర్వస్వంరా! నేనేం అన్నా కాదనవు కదా! నోరు తెరిచి ఏదీ అడగవు కదా! ఈ రోజుల్లో నీలాంటి భార్య దొరకడం నా అదృష్టంరా!!

"మీరు మాత్రం! నన్నెంత ప్రేమగా చూసుకుంటారు. ఏవండి ఇవాళ ఎప్పట్లా కాకుండా వేరే స్పెషల్‌గా గడపాలి మన పెళ్ళిరోజు!"

"అందుకే కదోయ్ ఇవాళ రోజుల్లా నీతో సరదాగా బయట తిరగాలని ప్లాన్ వేశాను. మార్నింగ్ షోదేనికైనా వెళదామా?"

ఇద్దరూ సోఫాలో పక్కపక్కన కూర్చున్నారు.

"సినిమా కొద్దండి ఎక్కడికైనా అలా తిరిగొద్దాం!"

"ఆ! ఐడియా తొందరగా తయారవు!" చేత్తో చిటికెవేసి రమణమ్మని తొందరపెట్టాడు.

"ఎక్కడికీ!"

'నీ కెందుకు! ముందు తయారవు! అచ్చు పెళ్ళికూతుర్లా తయారవాలి!" కన్ను గీటాడు.

"దారిలో పోస్టాఫీసులో మామయ్యగారి ఎమ్.ఒ. కట్టాలి."

"నువ్వెంత మంచిదానివి రవణా! నాన్నకి డబ్బు కట్టాలని ప్రతి నెల నువ్వే గుర్తు చేస్తావు. నువ్వు నాకే కాదురా మొత్తం మా కుటుంబానికే అదృష్టానివి."

భర్త మాటల్ని వారిస్తూ అందామె "ఊర్కోండి ఎవరైనా నవ్వుతారు. మీ నాన్నగారు మాత్రం మానాన్నగారి లాంటివారు కాదా! మనం డబ్బు పంపడం లేటయితే ఆ పల్లెటూళ్ళో వాళ్ళెంత ఇబ్బంది పడతారో నాకు తెలుసు."

భార్యని ఒళ్ళోకి లాక్కుని పెదాల మీద ముద్దు పెట్టుకున్నాడు అతను. "రండి తలంటుకి లేటవుతోంది! అప్పుడే 8 గం.లు అయిపోయింది."

ఇద్దరూ తలంట్లు పోసుకుని భోజనాలు చేసి బయటపడేసరికి పదిగంటలు అయింది అప్సరసలా ఉన్న భార్యని మెచ్చుకోలుగా చూసాడు వెంకటేశ్వర్రావు.

"అనవసరంగా సెలవు పెట్టారు" దారిలో అంది రమణమ్మ.

"పోన్లేవోయ్! ఈ రోజు నా జీవితంలో అతి ముఖ్యమైంది. నీలాంటి అనుకూలవతి భార్యగా దొరికిన ఈ రోజు నేను ఎంతో ఆనందంగా ప్రతి సంవత్సరం సెలబ్రేట్ చేసుకుంటాను."

"పదండి! పదండి! బస్సుపోతుంది. మిమ్మల్ని నేనూ, నన్ను మీరూ అవకాశం దొరకాలేగాని రోజుల తరబడీ పొగుడుకుంటూనే ఉంటాం.!"

సిటీ బస్ ఎక్కి మల్లేశ్వరం ఎయిటీన్ క్రాస్‌లో దిగారు ఇద్దరూ. నడుచుకుంటూ 'మయూర బోట్ సెంటర్' చేరారు.

పార్క్‌లో అడుగు పెడుతూనే తనని తాను మర్చిపోయింది రమణమ్మ. బంతి, చేమంతి ఇంకా రకరకాల పూల మొక్కలు అంతా ఒక పద్ధతిగా తీర్చిదిద్దినట్లున్నాయి. మొక్కలే చేపల్లా, ఏనుగుల్లా, గుడిలా, ఒంటెల్లా రకరకాల ఆకారాల్లో కత్తిరించబడి ఉన్నాయి. ఆ పార్క్ అందం చూస్తూ అలా నిలబడిపోయింది రమణమ్మ. భర్త చేయి పట్టుకుని అంది.

"అబ్బ, ఎంత బాగున్నాయో! పిల్లల్ని ఈ సారి ఇక్కడికి తప్పకుండా తీసుకురావాలండీ!"

"అలాగే!"

"అవునా! మనం బెంగుళూరు వచ్చి ఇన్నాళ్ళయ్యింది కదా! ఒక్కసారీ ఇక్కడికి తీసుకురాలేదేం?"

"నాకూ ఈ మద్యనే తెలిసిందోయ్! మాకొలీగ్ సుందర్రావు తెలుసుకదా! ఆ మధ్య

ఈ వేపు ఏదో పని ఉండి వెళుతుంటే తీసుకొచ్చి చూపించాడు!"

కబుర్లు చెప్పుకుంటూ మెల్లిగా అన్నీ చూసుకుంటూ, బోటు దగ్గరకు చేరుకొన్నారు ఇద్దరూ!

"ఈ చెరువులో రెండు రకాల బోట్లు ఉంటాయి! ఒకటి వాళ్ళు నడుపుతారు. మనిషికి రెండ్రూపాయలు. ఐదుగురు ఒకట్రిప్! ఒకరైనా ఇద్దరైనా పదిరూపాయలిస్తే తీసుకువెళతారు. ఇంకో రకం, మనిషి ఒక్కొంటికి ఇరవై రూపాయలు టిక్కెట్టు అది పెడల్ బోటు. సైకిల్ తొక్కుతున్నట్టు పెడలింగ్ చేస్తే దాని మీద ఎవరికి వాళ్ళు తిరిగి రావచ్చు. రెండోరకం బోటు ఎక్కుదాం" వివరాలు చెబుతూ అన్నాడు వెంకటేశ్వర్రావు.

"అమ్మో! నాకు భయం బాబూ! మనకి క్రొత్త కదా! సరిగా పెడలింగ్ చేయడం రాకపోతే మునిగిపోతామేమో!" రమణమ్మ భయాన్ని వ్యక్త పరిచింది.

"అనవసరంగా భయపడకోయ్! సుందర్రావుతో వచ్చినప్పుడు ఇద్దరం దాని మీద తిరిగాంలే"

ఆ భరోసాతో రమణమ్మ భర్తతో కలిసి పెడల్‌బోటు ఎక్కింది. అతను 'పెడలింగ్' చేయడం మొదలు పెట్టాడు. బోటుకదిలింది. ఉద్వేగంతో ఆమె అతని చేయి పట్టుకుంది. కాస్సేపటికి సర్దుకుని అతని చేయి విడిచిపెట్టి ఫ్రీగా కూర్చుంది. తలంటు పోసుకున్న జుత్తు గాలికి ఎగురుతుంటే చేత్తో వెనక్కి తోసుకుంటోంది.

"ఏమండీ! ఎంతో హాయిగా ఉందికదూ! చుట్టూనీరు! మధ్యలో బోటులో మనిద్దరమే మాయా బజార్‌లో లాహిరి లాహిరి పాట గుర్తు వస్తోంది!" రమణమ్మ తన్మయంగా అంది.

"ఔను సుమా! రవణా! ఓ పాట పాడవూ!"

భర్తగొంతులోని మెత్తని అభ్యర్థనకి రమణమ్మ తనకి తెలియకుండానే అన్ని అభ్యంతరాలు వదిలిపెట్టి పాట అందుకుంది. టైము ఒంటి గంట అయింది. అయినా బెంగుళూరులో ఎండలేతగా ఉంటుంది. అస్సలు ఇబ్బంది పెట్టదు. ఆహ్లాదకరంగా ఉన్న వాతావరణంలో సన్నని చిన్న గొంతుతో శ్రావ్యంగా పాడుతున్న భార్యని మురిపెంగా చూసుకున్నాడు వెంకటేశ్వర్రావు. టైమవగానే బోటు అప్పజెప్పి, ఇద్దరూ మొక్కలు చూసుకుంటూ ముందుకు వెళ్ళి కూర్చున్నారు.

అందమైన పూల మొక్కలు, గర్వంగా తలలూపుతూ చూసేవాళ్ళకి ఆనందాన్ని కలిగిస్తున్నాయి. సిస్టమేటిక్‌గా పెంచిన క్రోటన్స్ మొక్కలు అందరూ మెచ్చుకునేలా ఉన్నాయి. అక్కడక్కడా ఒకరిద్దరు  మనుషులు!

"రవణా! ఎలా ఉంది?"

చుట్టూ పరిశీలనగా చూస్తున్నదల్లా భర్తమాటలకు చిరునవ్వు నవ్వింది.

"ఎంతో హాయిగా ఉందండీ! ఈ జీవితం ఇలా మీ సమక్షంలో గడిచిపోతే చాలు! ఇంకేం కోరికా లేదు. నాకు!"

"పిచ్చి రమణా! ఈ మామూలు ఎల్.డి.సి. గుమస్తాగాడు నీకు కనీసం ఒక్కటంటే ఒక్క ఖరీదైన చీరైనా కొనలేదు. నువ్వు చాలా అల్పసంతోషివిరా! ఉన్నదాంతో సర్దుకుపోతావు. నువ్వు దేవతవిరా!"

"చాల్లే ఊర్కోండి! ఎవరైనా నవ్వుతారు. ఇంకేమైనా కబుర్లు చెప్పండి!" రాజ్‌కమల్ చీరకుచ్చెళ్ళను నలగకుండా సరిచేసుకుంటూ అంది రమణమ్మ.

"అబ్బ! ఎండ ఈసారి ఎక్కువయిందోయ్! అలా వెళ్ళి నీడలో కూర్చుందాం పద!"

పార్క్ వెనకాతల ఉన్న వెదురు పొదల వైపు నడిచారు ఇద్దరూ!

"అబ్బ! ఎంత చల్లగా ఉందిక్కడ! హాయిగా ఉంది" ఆమె క్రింద జాగ్రత్తగా చూసుకుని కూర్చుంటూ అంది!

"అది సరేనోయ్! పిల్లలకి ఏం కొందాం చెప్పు!"

"దారిలో ఓ పావుకేజీ స్వీటు ఏదైనా కొందాం! ఈ ఏడు చాల ఖర్చు పెడుతున్నాం మన పెళ్ళిరోజుకి! బెంగగా ఉంది. జీతం ఎలా సర్దాలో" దిగులుగా అంది రమణమ్మ.

"ఇక్కడ బెంగాగింగాజాన్తానై! ఏదైనా ఖుషీగా కబుర్లు చెప్పు! ఇంత డబ్బు ఖర్చు పెడుతున్నది హాయిగా ఉండటానికి! ఆ బెంగలన్నీ మర్చిపో" భార్యని ఉత్సాహపరుస్తూ అన్నాడు వెంకటేశ్వర్రావు.

ఏదో అనబోతూ అతనివేపు చూసిన రమణమ్మ పక్కున నవ్వింది.

"ఏమిటోయ్! ఏమైంది."

భర్త మాటలకు సమాధానం చెప్పకుండా ఇంకా నవ్వుతూనే ఉంది. కంగారుగా తనని తాను పరిశీలనగా చూసుకున్నాడతను. ఏం కనపళ్ళేదు.

"ఏంటోయ్! చెప్పకుండా నవ్వితే విషయం ఎలా తెలుస్తుందీ?"

"....వచ్చేటప్పుడు....మీరు ....అద్దంలో.... మొహం చూసుకున్నారా!" నవ్వాపుకుంటూ అంది ఆమె.

"ఏం! ఏమైంది!"

"ఏమైందా? వచ్చేటప్పుడు మీరు చేసిన పనికి మీ బుగ్గమీద కాటుక అంటుకుంది." ఆమాట ముగించే సరికి ఈసారి ఆమె ముఖం సిగ్గుతో ఎర్రబడింది.

"ఓ! అదా! మరి రాణీగారి అందం మతిపోగొడుతుంటే ఏం చేయాలి?" బుగ్గమీద రుమాలుతో తుడుచుకుంటూ అన్నాడు పోయిందా?"

"ఉహూ! నేను తుడుస్తానుండండి!" అతని చేతిలో రుమాలు తీసుకుని బుగ్గమీద తుడుస్తోంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=240**

** * **